క్లుప్తంగా

రాహుల్ సభను విజయవంతం చేయండి

డిచ్‌పల్లి: ఆర్మూర్‌లో శుక్రవారం నిర్వహించనున్న ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ కార్నర్ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ భూపతిరెడ్డి ఒక ప్రకటనలో కోరారు. జగిత్యాల్ జిల్లా నుంచి రోడ్డు మార్గంలో మోర్తాడ్‌కు రాహుల్ బస్సుయాత్ర చేరుకుంటుందని అక్కడ కార్నర్ మీటింగ్ అనంతరం ఆర్మూర్‌కు చేరుకుంటుందన్నారు. అనంతరం ఆర్మూర్ లో జరిగే కార్నర్ మీటింగ్‌కు కాంగ్రెస్ అభిమానులు, రైతులు, మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

డీఎస్పీ రూరల్ అభ్యర్థిగా రావుట్ల ప్రశాంత్



డిచ్‌పల్లి: ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ధర్పల్లి మండలం దుబ్బాక గ్రామానికి చెందిన రావుట్ల ప్రశాంత్‌ను పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ ప్రకటించారు. ఈసందర్భంగా డీఎస్పీ ఆధ్వర్యంలో గురువారం డిచ్‌పల్లిలో పార్టీ నేతలు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీల తరపున డీఎస్పీ పోటీచేస్తుందన్నారు. అనంతరం ప్రశాంత్‌ను పార్టీ నాయకులు సత్కరించారు. నాయకులు మహేష్, సుభాష్, ప్రశాంత్, మహిపాల్, సాయిలు పాల్గొన్నారు.

తపాలా బీమాను సద్వినియోగం చేసుకోవాలి



సిరికొండ: తపాలా శాఖ అందిస్తున్న ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఐపీపీబీ సీనియర్ మేనేజర్ మధుమోహన్ తెలిపారు. మండలంలోని పోత్నూర్ గ్రామానికి చెందిన దారావత్ రమేష్ గతంలో విద్యుత్ ప్రమాదంలో మృతిచెందాడు. దీంతో గురువారం మృతుడి భార్య లాలీకి రూ.10లక్షల బీమా చెక్కును తపాల శాఖ అధికారులు అందజేశారు. పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సుష్మిత బెనర్జీ, ఐపీపీబీ మేనేజర్ లక్ష్మణ్, స్నేహిత్, ఏఈవో శ్రీకాంత్ పాల్గొన్నారు.

రోడ్డు సమస్యను పరిష్కరించండి



సిరికొండ: తమ తండాలో రోడ్డు నిర్మాణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మండలంలోని వర్జన్‌తండా ప్రజలు డిమాండ్ చేశారు. ఈమేరకు గురవారం వారు హైదరాబాద్‌లో రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. జెడ్పీటీసీ మానేసింగ్, సర్పంచ్ సంగ్లు నాయక్, ఉపసర్పంచ్ సంతోష్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ జగన్‌కు సన్మానం



నిజామాబాద్ రూరల్: మండలంలోని గుండారం గ్రామంలో ఇటీవల నూతన వీడీసీ కార్యవర్గం ఏర్పాటైంది. ఈసందర్భంగా వారు గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ధర్పల్లి జెడ్పీటీసీ జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, సన్మానించారు. వీడీసీ ప్రతినిధులు సాయికుమార్, పోతన్న, పాషా, గంగాధర్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు



బోధన్: తమ సమస్యల పరిష్కారం కోసం పట్టణంలో ఎన్డీఎస్ఎల్ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం 76వ రోజు కొనసాగాయి. ఈసందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ.. ఫ్యాక్టరీ మూతపడి తొమ్మిదేళ్లు పూర్తికావస్తోందని, నాటి నుంచి బకాయి వేతనాలు చెల్లించకుండా యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. బకాయి వేతనాలు చెల్లించే వరకు దీక్షలు కొనసాగిస్తామన్నారు.

రామ రామ రామ ఉయ్యాలో..

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో బతుకమ్మ ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా గురువారం పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. సాయంత్రం వేళ బతుకమ్మలను ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసి, మహిళలు, యువతులు నృత్యాలు చేస్తూ బతుకమ్మ ఆడారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకువెళ్లి స్థానిక చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.



కంజర్ గ్రామంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, బాలికలు



డిచ్‌పల్లి మండలం గొల్లపల్లిలో...



మనోహరాబాద్‌లో..



ఆకుల కొండూర్ గ్రామంలో..



గంగాస్థాన్ మున్నూరుకాపుసంఘం ఆధ్వర్యంలో..



నర్సింగపూర్ గ్రామంలో బతుకమ్మలను నిమజ్జనానికి తీసుకెళ్తున్న మహిళలు..



ఖిల్లా డిచ్‌పల్లిలో..



ఖిల్లా డిచ్‌పల్లి గ్రామంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



జక్రాన్‌పల్లి మండలంలోని మనోహరబాద్‌లో..

దేవీ నారాయణీ నమోస్తుతే..





సుద్దపల్లిలో దుర్గామాత మండపం వద్ద హోమం నిర్వహిస్తున్న భక్తులు.. ధర్మారం(బి)గ్రామంలో..



ఆర్యనగర్‌లో..



నగరంలో అమ్మవార్లకు సారె సమర్పిస్తున్న మున్నూరుకాపు సంఘ సభ్యులు

డిచ్‌పల్లి/జక్రాన్‌పల్లి/నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. అయిదోరోజు అమ్మవారు లలితాత్రిపురసుందరీ దేవి(స్కందమాత) రూపంలో భక్తులకు దర్శమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం పలు గ్రామాల్లో కొలువైన దుర్గామాత మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, హోమాలు నిర్వహించారు. మండపాల నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. జక్రాన్‌పల్లి మండలంలోని సికింద్రాపూర్ గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున బోనాల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ కుంచాల విమల, సర్పంచ్ తలారి గంగామణి, నాయకులు పాల్గొన్నారు. నగరంలోని గాజుల్‌పేట్ విజయ్ కిసాన్ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో అమ్మవార్లకు సారె సమర్పించారు. నగరంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి వేడుకలకు అర్బన్ ఎమ్మెల్యే గణేశ్ గుప్తా హాజరయ్యారు.





మార్కండేయ మందిరంలోని అమ్మవారు.. సికింద్రాపూర్‌లో బోనాల ఊరేగింపు నిర్వహిస్తున్న ఎంపీపీ

ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వాలు



మాట్లాడుతున్న పాలడుగు భాస్కర్

ఖలీల్‌వాడి: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ, మళ్లీ అధికారం దక్కించుకోవడానికి యత్నిస్తున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పాలడుగు భాస్కర్ పేర్కొన్నారు. నగరంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో గురువారం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్య రంగాలను ప్రజలకు చేరువ చేయడానికి ఎటువంటి చర్యలను చేపట్టకుండా మోసం చేయాలని ఆలోచిస్తున్నాయన్నారు. మల్యాల గోవర్ధన్ రాజీనామాను ఆమోదించారు. నాయకులు రమేష్ బాబు, పెద్దివెంకట్ రాములు, వెంకటేష్ పాల్గొన్నారు.

యాదవుల ఆర్థికాభివృద్ధికి కేసీఆర్ కృషి



యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా

నిజామాబాద్‌నాగారం: గొల్ల, కురుమలు ఆర్థికంగా వృద్ధి సాధించాలని సబ్సిడీలో గొర్రెల పంపిణీకి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారని, గొల్ల కురుమల సంక్షేమమే లక్ష్యంగా పారదర్శకంగా గొర్రె పిల్లలు పంపిణీ చేశామని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. నగరంలోని వినాయక మున్నూరుకాపు సంఘంలో గురువారం యాదవ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యాదవుల ఆత్మగౌరవానికి ప్రతికగా రూ.25 లక్షలతో యాదవ భవనం నిర్మిస్తున్నమన్నారు. నగరంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నమన్నారు. మేయర్ నీతూకిరణ్, కార్పొరేటర్‌లు మల్లేష్ యాదవ్, ఆకుల హేమలత, నాయకులు నాని, గుర్రం మల్లేష్, కుంభలా యాదగిరి, రఘు, దేవేందర్, మేక లక్ష్మీ, మంజుల పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



మోపాల్: నగరశివారులోని బోర్గాం(పి) గ్రామాభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడితోపాటు అన్ని కులాల నుంచి సభ్యులు ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా ఈగ శేఖర్‌రెడ్డి, సభ్యులుగా శామకూర భాస్కర్‌రెడ్డి, సందగిరి సాయిరెడ్డి, చిట్టి మోహన్, గుత్ప దశరథ్, బెండ కొండయ్య, యాదల మల్లయ్య, మేకల చందర్, కాలూరి గంగాధర్, బత్తుల రాంచందర్, కల్లెడ భాస్కర్, బాయికాడి గంగారాం, తోట శాస్త్రీ, సాయిలు, మేకల సాయి, నాగభూషణ్, బాబు మియా ఎన్నికయ్యారు. అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. 21న గ్రామంలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి



వర్ని: నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం కోసం కృషి చేయాలని పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి పోచారం సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మోస్రా మండల కేంద్రంలో గురువారం ఆయన పార్టీ ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించేందుకు ప్రత్యేక వ్యూహంతో ముందుకు వెళ్లాలని సూచించారు.

ప్రతిష్టాత్మకంగా కార్నర్ మీటింగ్

మోర్తాడ్(బాల్కొండ): ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ శుక్రవారం మోర్తాడ్‌లో నిర్వహించనున్న కార్నర్ మీటింగ్‌ను విజయవంతం చేయడానికి కాంగ్రెస్ శ్రేణులు విశేషంగా కృషి చేస్తున్నాయి. రాహుల్ గాంధీ తొలిసారి బాల్కొండ నియోజకవర్గంలో పర్యటించనుండటంతో ఈ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు. వచ్చే నవంబర్‌లో జరుగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల తొలి జాబితాలోనే బాల్కొండ అభ్యర్థిగా ముత్యాల సునీల్‌రెడ్డి పార్టీ అధిష్టానం ప్రకటించింది. గతంలో టిక్కెట్‌ల కేటాయింపు విషయంలో నాన్చుడు ధోరణి అవలంభించిన పార్టీ ఈసారి ముందస్తు ప్రణాళికతో వ్యవహరించడం విశేషం. బాల్కొండలో ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి గెలిచి పార్టీకి పూర్వవైభవం తీసుకరావాలని ఆ పార్టీ నాయకులు ఆశిస్తున్నారు. తొలిజాబితాలోనే నియోజకవర్గం నుంచి పోటీచేసే అభ్యర్థి ఖరారు కావడంతో రాహుల్ సభను ఎలాగైనా విజయవంతం చేయాలని నాయకులు జనసమీకరణపై దృష్టి సారించారు. కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకును పెంచుకోవడానికి గల్ఫ్ వలస కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, రైతులను కార్నర్ సభలో భాగస్వాములుగా చేయాలని పార్టీ నాయకులు ప్రయత్నాలను మొదలు పెట్టారు. జగిత్యాల్ జిల్లా నుంచి నిజామాబాద్ జిల్లాలో కమ్మర్‌పల్లి సరిహద్దులో ప్రవేశించే రాహుల్ బస్సు యాత్రకు పెద్ద ఎత్తున స్వాగతం పలికి మోర్తాడ్‌లో నిర్వహించే కార్నర్ సభలో ప్రజలు పాల్గొనేలా నాయకులు ప్రయత్నిస్తున్నారు.

కార్నర్ మీటింగ్ స్థల పరిశీలన

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం రాహుల్‌గాంధీ నిర్వహించే కార్నర్ మీటింగ్ స్థలాన్ని గురువారం కాంగ్రెస్ నాయకులు, జాతీయ భద్రత సిబ్బంది పరిశీలించారు. మోర్తాడ్‌లో కార్నర్ మీటింగ్ అనంతరం బస్సుయాత్ర ర్యాలీగా అంబేడ్కర్ చౌరస్తాకు చేరుకుని అక్కడ రాహుగాంధీ ప్రసంగిస్తారని నాయకులు పేర్కొన్నారు. అనంతరం ఆయన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలికాప్టర్‌లో హైదరాబాద్‌కు బయలుదేరుతారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

బోధన్: పట్టణంలోని బీఆర్ఎస్ నాయకులు గురువారం రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వీరికి పార్టీ నాయకుడు తూముశరత్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పాషా మోహినోద్దీన్‌లు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,200	వెండి (కిలో)	76,500
22 క్యారెట్స్	56,610		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్డ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	15	30	గాజరుగడ్డ	30	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	30	50	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	60	80	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	60
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	80	100	చామగడ్డ	40	60
కొత్తిమీర	70	90	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	80	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 భగవంత్ కేసరి(తెలుగు)-10.25,1.20, 4.15,7.20,10.30

స్క్రీన్-3 లియో(తెలుగు)-10.05,4.25, 10.40 టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-1.05 7.30 : లియో(తెలుగు)-1.15,7.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 లియో(తెలుగు)-11.55,3.20,6.45, 10.10

స్క్రీన్-2 భగవంత్ కేసరి(తెలుగు) - 12.25,3.35,7.00,10.25

స్క్రీన్-3 టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-11.10,6.10 భగవంత్ కేసరి(తెలుగు)-2.45 యారియన్-2(హిందీ)-9.45

స్క్రీన్-4 యారియన్-2(హిందీ)-3.25 గణపతి(హిందీ)-6.35 లియో(తెలుగు)-9.30

దేవి టైగర్ నాగేశ్వర్‌రావు(తెలుగు)

నటరాజ్ గణపతి(హిందీ)

లలితామహల్ భగవంత్ కేసరి(తెలుగు)

విజయ్ లియో(తెలుగు)

హక్కుల సాధన కోసం పోరాడుదాం

రుద్రూర్: గీత కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడుదామని రాష్ట్ర గీతా పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి విఠల్‌గౌడ్ పేర్కొన్నారు. కోటగిరిలో గురువారం సంఘం 66వ వార్షికోత్సవాన్ని పురస్కారించుకుని సంఘ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గీత కార్మికుల కుటుంబాల కోసం నిరంతరం పోరాటాలు చేసిన ఏకైక సంఘం తెలంగాణ గీతా పనివారల సంఘమని అన్నారు. ధర్మ బిక్షం నాయకత్వంలో 1957లో సంఘాన్ని స్థాపించి కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేశారని గుర్తు చేశారు. నాయకులు వెంకట్‌గౌడ్, సురేష్‌గౌడ్, పండరిగౌడ్, నరేష్‌గౌడ్ పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

బాల్కొండ: మెండోరా మండలం పోచంపాడ్ వద్ద జాతీయ రహదారి 44పై గురువారం పోలీసులు ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు. ఎన్నికల నేపథ్యంలో పోచంపాడ్ వద్ద అంతర్ జిల్లాల చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. చెక్‌పోస్టును ఆర్మూర్ ఏసీపీ జగదీష్ చందర్ తనిఖీ చేశారు. డబ్బు, ఆభరణాలకు సరైన పత్రాలు లేకుంటే సీజ్ చేయాలన్నారు. సీఐ గోవర్ధన్‌రెడ్డి, ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



22న జిల్లాకు మందకృష్ణ మాదిగ రాక



మోపాల్(నిజామాబాద్ రూరల్): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఈనెల 22న రానున్నట్లు ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి గంధమాల నాగభూషణ్ మహాజన్ తెలిపారు. నగరశివారులోని బోర్గాం (పి)లో గురువారం ఆయన మాదిగల విశ్వరూప బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా నాగభూషణ్ మహాజన్ మాట్లాడుతూ.. 22న మాదిగల విశ్వరూప బహిరంగ సభ సన్నాహక సమావేశాన్ని బోర్గాం(పి)లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈసమావేశానికి మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని తెలిపారు. నాయకులు డల్ల సురేష్, లక్ష్మీ, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ అర్బన్: నగరంలోని శ్రద్ధానంద్ గంజ్‌లో గురువారం మాదిగల బహిరంగ సభ కరపత్రాలను మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ప్రతినిధులు యమున ఆవిష్కరించారు.సభ్యులు సుధ, కల్యాణి, శంకరవ్వ ఉన్నారు.